
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 50 | గురువారం 9 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# పేదల సంక్షేమమే ఆర్డీటీ లక్ష్యం






- డా. విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలు
- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 2,000కి పైగా గ్రామాల్లోవేడుకలు
- ఆర్డీటీ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతుగా ప్రజలు 1,10,000 'సేవా హుండీలతో' ఈ వేడుకల్లో మంచో ఫెర్రర్ విశాల ఫెర్రర్ పాల్గొన్నారు

**అంకుశం ప్రతినిధిఅనంతపురం, ఏప్రిల్ 09**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆర్డిటి పనిచేస్తుందని విద్యా వైద్య క్రీడా రంగాల్లో మెరుగైన సమాజం నిర్మించాలని ఆర్డిటి లక్ష్యం అని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ ఉన్నారు తన తండ్రి విన్సెంట్ ఫెర్రర్1969లో 'రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్' (=ఞ)ను స్థాపించి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని గ్రామీణ ప్రజల సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి వేడుకలను, రెండు తెలుగు రాష్ట్రాలలోని 2,000కి పైగా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామీణ ప్రజల అభ్యున్నతికి విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రజలు తమ ఇళ్లలో ఏర్పాటు చేసుకున్న 1,10,000 'సేవా హుండీలను' పగులగొట్టి, అందులోని మొత్తాన్ని సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఇతరులకు సహాయం అందించేందుకు విరాళంగా ఇచ్చారు. 2012లో 40,000 సేవా హుండీల లక్ష్యంతో ప్రారంభమైన 'భారతీయుల కొరకు భారతీయులు' (×అ఼ఞ టశీ ×అ఼ఞ) ఉద్యమంలో ఈ సేవా హుండీలు ఒక భాగం. "స్పందించు - సహాయం అందించు" అనే నినాదంతో, సామాన్య ప్రజలు, ఆర్డీటీ సంస్థ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం మరియు మద్దతును అందిస్తున్నారు. కుందుర్పి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మోంచో ఫెర్రర్, మహిళా సాదికరత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ రవి కాంత్ రమణపాల్గొన్నారు.

# జగన్ మోహన్‌రెడ్డి 'మావిగన్' జోకర్

- 3 రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు
- వారసులం అని చెప్పుకునే జగన్, వైఎస్సార్ పేరు వాడుకున్నారు
- వైఎస్సార్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదు
- 'ఎక్స్' వేదికగా మండిపడ్డ షర్మిలా



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

జగన్ మావిగన్ జోకర్ అయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు, సోదరి వైఎస్ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మూడు రాజధానుల పేరుతో రుషికొండను మింగేసిన జగన్, సొంతానికి ప్యాలెస్?లు కట్టుకున్నారని ఆరోపించారు. అధికారం దూరమవగానే మావిగన్ పేరిట కొత్త వాదన వినిపిస్తున్నారని విమర్శించారు. వైఎస్సార్ వారసులం అని చెప్పుకునే జగన్ ఆయన పేరును వాడుకున్నారు తప్పిస్తే, ఆయన ఆశయాలకు వారసులు కాలేదని దుయ్యబట్టారు. వైఎస్సార్సీపీలో నిజంగా వైఎస్సార్ ఐడియాలజీ ఉంటే జగన్ సీఎం అయ్యి కూడా వైఎస్సార్ జలయజ్ఞాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. వైఎస్సార్ వ్యతిరేకించినా బీజేపీకి దత్తపుత్రుడుగా ఎందుకు మారారని జగన్‌ను నిలదీశారు. దళితులు, క్రిస్టియన్లపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్ ప్రజాప్రస్థానం పాదయాత్రకు నేటికి 23 ఏళ్లు అయ్యాయని వైఎస్ షర్మిలా గుర్తుచేశారు. 2003 ఏప్రిల్ 9న చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు 1457 కిలోమీటర్లు వైఎస్సార్ పాదయాత్ర చేపట్టారని తెలిపారు. వైఎస్సార్, - మిగతా2లో

# బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

- గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుంది
- "రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు అని నేను చూశాను
- ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది.
- మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు



# రేషన్ దుకాణాల వద్ద నో స్టాక్ బోర్డులు

- మూడు నెలల బియ్యంపై లబ్ధిదారుల్లో భయంభయం
- 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేపడుతోన్న ప్రభుత్వం
- బియ్యం చౌకధరల దుకాణాల్లో నిల్వ చేసుకునే సౌకర్యం లేకపోవడంతో సమస్యలు
- తొలి విడత కోటా అయిపోవడంతో నో స్టాక్ బోర్డులు



**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేపడుతోన్న విషయం తెలిసిందే. అయితే రేషన్ బియ్యం పంపిణీకి అనుగుణంగా బియ్యం సరఫరా ఉండటం లేదని లబ్ధిదారులు, డీలర్లు అంటున్నారు. 3 నెలల కాలానికి సంబంధించిన బియ్యం చౌకధరల దుకాణాల్లో నిల్వ చేసుకునే - మిగతా3లో

# బీఆర్ఎస్ పార్టీలో చేరడం పక్కా

- రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుంది
- నష్టపోయిన ప్రతి రైతును గత ప్రభుత్వం ఆదుకుంది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయింది
- కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోలేదు
- ప్రజలు కేసీఆర్ 10 సంవత్సరాల పాలన తర్వాత బెటర్ పాలన కావాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జగిత్యాల**

రేవంత్ రెడ్డి పాలన కన్నా కేసీఆర్ పాలన బాగుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ పాలన తిరోగమనంలో నడుస్తుందని వెల్లడించారు. గురువారం జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. నష్టపోయిన ప్రతి రైతును గత ప్రభుత్వం ఆదుకుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, నిరుద్యోగులను ఏనాడు పట్టించుకోలేదు. ప్రజలు కేసీఆర్ 10 సంవత్సరాల పాలన తర్వాత బెటర్ పాలన కావాలని - మిగతా3లో

# నారీశక్తిని బలోపేతం చేద్దాం

నారీశక్తిని బలోపేతం చేద్దాం అంటూ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం ఒక బ్లాగ్ చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి ఏప్రిల్ 16 నుంచి చారిత్రక పార్లమెంటు సెషన్ జరగబోతోందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు (ఏప్రిల్ 18 వరకు) ఈ సెషన్ వేదికగా చేయనున్న శాసనపరమైన ప్రక్రియల గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ అధినియం (106వ రాజ్యాంగ సవరణ చట్టం – 2023) కోట్లాది భారతీయ వనితల ఆకాంక్షలకు ప్రతిరూపమని మోదీ అభివర్ణించారు. మహిళలు పురోగమిస్తేనే సమాజం పురోగమిస్తుందనే భారతీయ నాగరికతా స్ఫూర్తికి ఎప్పటినుంచో మార్గదర్శకంగా ఉన్న ఒక సూత్రానికి ఈ చట్టం ప్రతీకగా నిలుస్తుందన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం, పార్టీలు, వ్యక్తులకు అతీతంగా ఐక్యతా భావనతో, బాధ్యతాయుత వైఖరితో సహకారాన్ని అందించాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. నారీశక్తి బలోపేతానికి ఈ చట్టం అమలు అత్యవసరమని ఆయన చెప్పారు. దేశ ప్రయోజనాలు, భావితరాల బంగారు భవిష్యత్, ప్రజాస్వామిక – రాజ్యాంగ విలువల బలోపేతం కోసం మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం అవసరమన్నారు. దేశ వికాసానికి దోహదపడే నారీశక్తిని బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మోదీ పేర్కొన్నారు. ఒక ప్రజాస్వామిక వ్యవస్థలోని నిజమైన బలం, కాలక్రమేణా పరిణామం చెంది మరింత సమ్మిళితం కాగల దాని సామర్థ్యంలోనే దాగి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**మహిళల భాగస్వామ్యంతో జన జీవితాలు సుసంపన్నం**

భారత జనాభాలో సగం మంది ఉన్న మహిళలు అందిస్తున్న సేవలు అపారమైనవని, అమూల్యమైనవని ప్రధాని కొనియాడారు. నేడు ప్రతీ రంగంలోనూ భారతీయ మహిళలు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ నుంచి స్టార్టప్‌ల దాకా, క్రీడల నుంచి సాయుధ దళాల దాకా, సంగీతం నుంచి కళల దాకా భారతదేశ ప్రగతిలో మహిళలు అగ్రగామిగా నిలుస్తున్నారని మోదీ పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలలో భారతీయ మహిళలకు



విద్యా వనరులు, ఆరోగ్య వసతులు, ఆర్థిక సదుపాయాలను పెద్దఎత్తున అందుబాటులోకి తెచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వాటన్నింటి ఫలితంగా ఆర్థిక, సామాజిక వ్యవహారాల్లో మహిళల భాగస్వామ్యం చాలావరకు పెరిగిందన్నారు. కానీ రాజకీయాలు, చట్టసభల్లో మాత్రం మహిళల ప్రాతినిధ్యం జనాభాకు సరిసమాన స్థాయిలో లేకుండా పోవడం అనేది దురదృష్టకర అంశమని ప్రధాని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ పాలనలో, నిర్ణయాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే వారు తమ అనుభవాలు, ఆలోచనలతో జన జీవితాలను సుసంపన్నం చేసి, పాలనలో నాణ్యతను పెంచుతారని మోదీ చెప్పారు.

**వాయిదా వద్దు– 2029 నుంచే అమలు**

“2029లో జరగనున్న లోక్‌సభ, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తేవడం తప్పనిసరి. ఈ బిల్లు అమలుపై పార్లమెంటు ఆమోదాన్ని పొందే ప్రయత్నాన్ని వాయిదా వేయడం అంటే, అసమానతలను ఇంకా పొడిగించడమే అవుతుంది. భారత్ వికసిస్తున్న ఈ తరుణంలో, దేశ జనాభాలో సగ భాగం ఉన్న మహిళలకు చట్టసభల్లో అవకాశాలు పెరగాలి. తద్వారా మహిళా వికాసంపై భారత్ నిబద్ధతకు గౌరవం లభిస్తుంది. భారత ప్రజాస్వామ్యంలో మహిళలకు అవకాశాలను పెంచడం ద్వారా దాన్ని మరింత జవాబుదారీగా, భవిష్యత్ అవసరాలను తీర్చేదిగా తీర్చిదిద్దుకుందాం. ప్రజాస్వామిక సంస్థల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు గత కొన్ని దశాబ్దాల్లో నాటి ప్రభుత్వాలు కూడా చాలానే ప్రయత్నాలు చేశాయి. ఇందుకోసం వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. బిల్లుల ముసాయిదాలను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. కానీ వాటికి ఎన్నడూ పార్లమెంటు ఆమోదం లభించలేదు. కానీ చట్టసభల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే అంశంపై అన్ని రాజకీయ పక్షాల్లో ఏకాభిప్రాయం అదే విధంగా కొనసాగింది. ఈక్రమంలోనే 2023 సెప్టెంబరులో నారీశక్తి వందన్ అధినియం చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఆ చారిత్రక ఘట్టం చోటుచేసుకున్న రోజు నా జీవితంలో చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నాను” అని ప్రధాని మోదీ బ్లాగ్‌లో రాశారు.

**సమసమానత్వ భావనకు ఆచరణ రూపు**


“మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనేవి భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన అంశం. దీన్ని అమల్లోకి తెస్తే మన దేశం సమసమానత్వ భావనకు ఆచరణ రూపును ఇచ్చినట్టు అవుతుంది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి ఆచరణ రూపాన్ని ఇవ్వడం మనందరి బాధ్యత. దేశ భవిష్యత్ నిర్మాణంలో పౌరులు అందరికీ సరిసమాన భాగస్వామ్యాన్ని, ప్రాతినిధ్యాన్ని కల్పించడం తప్పనిసరి. ఈవిషయంలో ఇక ఏమాత్రం జాప్యం జరగకూడదు. దీనిలో ఏ మాత్రం జాప్యం జరిగినా సమానత్వ భావనకు, ప్రజాస్వామిక సమ్మిళిత తత్వానికి విఘాతం కలుగుతుంది” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పండుగల సీజన్‌లోనే చారిత్రక పార్లమెంటు సెషన్**

“మన దేశంలో త్వరలోనే పండుగల సీజన్ మొదలుకాబోతోంది. అసోంలో రంగోలీ బిహు, ఒడిశాలో మహా బిషుబ పనా సంక్రాంతి, బంగాల్‌లో పోయిల బైశాఖ్, కేరళలో విషు, తమిళనాడులో పుథాండు, పంజాబ్ – ఉత్తరాది రాష్ట్రాల్లో బైశాఖి పర్వదినాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ వేడుకల్లో భాగం కానున్న యావత్ దేశ ప్రజలకు నా తరఫున శుభాకాంక్షలు. ఈ పర్వదినాలు అందరి జీవితాల్లో ఆనందకాంతులను నింపాలని నేను కోరుకుంటున్నాను. ఏప్రిల్ 11న మహాత్మా పూలే 200వ జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి జరగనున్నాయి. ఏప్రిల్ 16న చారిత్రక పార్లమెంటు సెషన్ మొదలుకానుంది. ఇది మన దేశ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను ప్రసాదిస్తుంది. రాజ్యాంగ విలువలకు, సమసమానత్వ భావనకు, ప్రజాస్వామిక స్ఫూర్తికి ఊపిరులు ఊదే నిర్ణయాన్ని ఆ మూడు రోజుల పార్లమెంటు సెషన్‌లో తీసుకోబోతున్నాం” అని ప్రధాని మోదీ వెల్లడించారు.

## స్త్రీలనే కాదు– పురుషులను కూడా
# అనుమతించని ఆలయాలున్నాయి

శబరిమల ఆలయంలో 10 నుంచి 50 ఏళ్ల వయస్సు మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం గట్టిగా సమర్థించింది. 2018 నాటి సుప్రీంకోర్టు తీర్పు పురుషులు ఉన్నతులని, మహిళలు తక్కువ స్థాయి వారన్న ఆపోహ ఆధారంగా ఇచ్చినట్లు అభిప్రాయపడింది. ఇది కేవలం మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన విషయమని స్పష్టం చేసింది. వివిధ మతపరమైన ప్రదేశాల్లో మహిళల పట్ల వివక్షకు సంబంధించిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ చేపట్టింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ వాదనలు వినిపించారు. దేశంలో పలు ఆలయాల్లో పురుషులకు సైతం అనుమతి లేదని తుషార్ మెహతా తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను లిఖితపూర్వకంగా రాజ్యాంగ ధర్మాసనానికి సమర్పించారు. మన దేశంలో పురుషులకు ప్రవేశం లేని ఆలయాలు కూడా ఉన్నాయని, దేవి భగవతి టెంపుల్స్‌లో కొన్నేళ్లుగా ఇలాంటి ఆచారం కొనసాగుతోందని చెప్పారు. శతాబ్దాలుగా వస్తున్న ఆచారం ప్రకారం కేరళలోని కొట్టంకులంగర శ్రీ దేవి ఆలయంలో చమయవిళక్కు ఉత్సవం సందర్భంగా పురుషులు మహిళల్లా చీరకట్టుకుని వెళ్తారని తెలిపారు. ఈ అలంకరణలో ఇంట్లో మహిళలే వారికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. మత విశ్వాసాలు పురుషుల కేంద్రకృతంగా లేదా మహిళా కేంద్రకృతంగా ఉన్నాయనే ప్రశ్న ఉత్పన్నం కాదని తుషార్ మెహతా వాదించారు. శబరిమల కేసులో ఇది భక్తుల విశ్వాసాలకు సంబంధించినదిగా చూడాలని తుషార్ మెహతా కోర్టుకు వివరించారు. రాజ్యాంగ నైతికత ఆధారంగా కాకుండా, మతవిశ్వాసాల ప్రాతిపదికన ఈ ఆచార వ్యవహారాలను చూడాలని అదనపు సొలిసిటర్ జనరన్ కేఎం నటరాజ్ వాదించారు.



**‘మతంలోని మూఢనమ్మకాలను గుర్తించే అధికారం ఉంది’**


మతపరమైన ఆచారాల్లో ఏది మూఢనమ్మకమో, కాదో నిర్ణయించే అధికారం, హక్కు న్యాయస్థానానికి ఉందని బుధవారం సుప్రీంకోర్టు పేర్కొంది. న్యాయమూర్తులు చట్టం విషయంలో మాత్రమే నిపుణులు, మత విషయాల్లో కాదని తెలిపింది. న్యాయస్థానాలు మత ఆచారాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేవన్న కేంద్ర వాదనకు ప్రతిస్పందనగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

**కేసు నేపథ్యం**

2018 సెప్టెంబర్‌లో శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న శతాబ్దాల నాటి ఆచారాన్ని సుప్రీంకోర్టు నిషేధించింది. ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం 4:1 మెజారిటీ చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఆ ఆచారం చట్టవిరుద్ధమని, రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి మహిళలకు ప్రవేశం కల్పించింది. అయితే, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. 2019 నవంబర్ 14న విచారణ చేపట్టిన అప్పటి సీజేఐ రంజన్ గొగోయ్ నేతృత్వంలోని ధర్మాసనం 3:2 మెజారిటీతో ఈ అంశాన్ని 9 మంది సభ్యులుగల అత్యున్నత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో, 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణను చేపట్టింది. ఈనెల 22 వరకు రోజువారి విచారణ జరగనుంది. ఈ ధర్మాసనంలో జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్, జస్టిస్ ప్రసన్న బి వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ ఉన్నారు. ఈ బెంచ్ ఆధ్వర్యంలో కేరళలోని శబరిమల ఆలయంతో సహా, వివిధ మత ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై, అలాగే వివిధ మతాల్లో ఉన్న స్త్రీ మత స్వేచ్ఛ పరిధిపై విచారణ జరుగుతోంది.

# లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ దాడి

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ప్రకటన వెలువడిన వెంటనే లెబనాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులతో విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. ఈ దాడుల్లో భారీగా ప్రాణనష్టం జరిగింది. మొత్తం 254 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత కూడా ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడికి పాల్పడటంతో ఇరాన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ క్రమంలోనే హర్మూజ్ జలసంధిని మూసివేస్తున్నట్టు ప్రకటించింది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన వెంటనే లెబనాన్‌పై ఈ దాడులు జరిగాయి. కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా తమ మిత్రపక్షాలపై కూడా దాడులు చేయకూడదని ఇరాన్ డిమాండ్ చేయగా.. ఇజ్రాయెల్ అంగీకరించలేదు. హెజ్బొల్లా చేసే దాడులను అడ్డుకొనే లక్ష్యంతో లిటాని నది వరకు బఫర్‌జోన్‌ను ఏర్పాటు చేసుకోవడానికి మార్చి 2న ఇజ్రాయెల్ సైన్యం లెబనాన్‌లో గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఇప్పుడు ఆ ఆపరేషన్‌ను ఆపేందుకు ఇజ్రాయెల్ సుముఖంగా లేదు. కాల్పుల విరమణ ప్రకటన అనంతరం 10 నిమిషాల వ్యవధిలో లెబనాన్‌లోని పలు ప్రదేశాలపై ఇజ్రాయెల్ 100 ఎయిర్ స్ట్రైక్స్ చేపట్టింది.




## జగన్ మోహన్‌రెడ్డి ‘మావిగన్’ జోకర్

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ అధికారంలో తెచ్చిన ఒక శాశ్వత జ్ఞాపకంగా ఉండిపోయారన్నారు. ఐడియాలజీ కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు.

**వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే**

మాట తప్పం, మడమ తిప్పం అనే వైఎస్సార్ ట్యాగ్ లైన్ వాడుకోవడం తప్పిస్తే జగన్ చేసిందేమిటని షర్మిలా నిలదీశారు. పూర్తిగా మద్యనిషేధం విధిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఓన్లీ క్యాష్ అంటూ కల్తీ మద్యం అమ్మడం మాట తప్పడం కాదా అని విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు. వైఎస్సార్ హయాంలో మొదలైన ఉపాధిహామీ పథకం ఇప్పుడు నిర్వీర్యం అవుతుంటే జగన్ నోరు మెదపకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలని ‘ఎక్స్’ వేదికగా షర్మిల ప్రశ్నించారు.

**సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్**

అలాగే సంక్షేమానికి సారథి దివంగత నేత వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆయన ప్రతీ పథకం ప్రజల కష్టం కన్నీళ్ల నుంచి పుట్టిందే అని వైఎస్ షర్మిలా తెలిపారు. ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, జలయజ్ఞం, ఇందిరమ్మ పక్కా ఇళ్లు, పావుల వడ్డీకే రుణాలు, 108/104 అంబులెన్స్ సేవలు ఇలా ప్రతీది ఒక చరిత్ర అని వెల్లడించారు. మిగతా రాష్ట్రాలకు ఆనాడు వైఎస్సార్ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్సార్ ఐడియాలజీ బ్రతికి ఉంది కేవలం కాంగ్రెస్ పార్టీలోనే అన్నారు. మహానేత ఆశయాలు మళ్లీ కాంగ్రెస్?తోనే సాధ్యం అన్నారు.

## ‘సీట్లు పెంచకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి’

లోక్‌సభలో సీట్ల సంఖ్యను పెంచడానికి ప్రతిపాదించిన డీలిమిటేషన్ ప్రక్రియను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా ఖండించారు. దీనిని అధికార పునర్ నిర్మాణంగా అభివర్ణించిన ఆయన, నారీ శక్తి వందన అధినియంపైనా స్పందించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు కోసం 2011 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, ఉత్తర భారత రాష్ట్రాల సీట్లు దాదాపు రెట్టింపు అవుతాయని ఆరోపించారు. అయితే, అదే సమయంలో లోక్‌సభలో దక్షిణ భారత రాష్ట్రాల వాటా సుమారు 24 శాతంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్‌కు డీఎంకే వ్యతిరేకం కాదని, అయితే సభలో సీట్లను పెంచకుండా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. “ఇది సంస్కరణ కాదు, అధికారాన్ని పునర్నిర్మించడమే. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పార్లమెంటు పునాదులను క్రమపద్ధతిలో నాశనం చేస్తోంది. చర్చలకు, జవాబుదారీతనానికి ఒక చైతన్యవంతమైన వేదికగా ఉండాల్సిన పార్లమెంటు, తమ ప్రజల తరఫున మాట్లాడటానికి సభ్యులకు కనీసం సరైన సమయం కూడా లభించడంలేదు. సీట్లను పెంచాలన్న ఈ ప్రతిపాదన ‘కనిష్ఠ ప్రభుత్వం– గరిష్ఠ పాలన’ అనే వారి సొంత నినాదానికి పూర్తిగా విరుద్ధం. ఇది కేవలం ఖర్చును పెంచి, పన్ను చెల్లింపుదారులపై భారం మోపి, పార్లమెంటరీ పనితీరు నాణ్యతను నీరుగారుస్తుంది. భారతదేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్వచించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 స్ఫూర్తికి కూడా ఇది విరుద్ధం. రాష్ట్రాల గొంతులను నొక్కడం, అర్థవంతమైన సంప్రదింపులను దాటవేయడం ప్రజాస్వామ్యం కాదు. ఇది భారతదేశ సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీస్తోంది.” జనాభా నియంత్రణలో విజయం సాధించిన రాష్ట్రాలకు శిక్షగా ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను అభివర్ణించారు ముఖ్యమంత్రి స్టాలిన్. “ఈ ప్రక్రియ భారతీయ జనతా పార్టీ ఆధిపత్యం ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు అనుకూలంగా మారుస్తుంది. అదే సమయంలో దక్షిణ భారతదేశ గొంతును అణచివేస్తుంది. సీనియర్ నాయకుడు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పినట్లుగా ఇది తటస్థ ప్రక్రియ కాదు. ఇది ఒక పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ పునర్ నిర్మాణం. దీనివల్ల ఉత్తరాది రాష్ట్రాలు దాదాపు రెట్టింపు ప్రయోజనం పొందనున్నాయి. అయితే, దక్షిణాది వాటా మాత్రం సుమారు 24 శాతం వద్ద నిలిచిపోయింది. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ వంటి రాష్ట్రాలను ఇది శిక్షించడం తప్ప మరేమీ కాదు. సిద్దరామయ్య, పినరయి విజయన్, రేవంత్ రెడ్డితో సహా దక్షిణాది ముఖ్యమంత్రులు ఇది సమాఖ్యవాదాన్ని వక్రీకరించి, కొన్ని ప్రాంతాల్లో అధికారాన్ని కేంద్రీకరిస్తుందని హెచ్చరించారు.” అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణ తీసుకురావడాన్ని స్టాలిన్ ప్రశ్నించారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేస్తున్న రాజకీయ ఎత్తుగడ అని ఆరోపించారు. “ఈ సమయం తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తోంది. రాష్ట్ర ఎన్నికల మధ్యలో తీవ్ర ప్రభావం చూపే నిర్ణయాన్ని ఎందుకు ముందుకు తీసుకువచ్చారు 2024 పార్లమెంట్ ఎన్నికలకు ముందు మహిళా ఓటర్లను ప్రభావితం చేయడానికి గతంలో చేసిన ప్రయత్నాల మాదిరిగానే, ఇప్పుడు కూడా ఇది మరో రాజకీయ ఎత్తుగడని నిస్సందేహంగా చెబుతున్నాను. మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను మేము గట్టిగా సమర్థిస్తున్నాం. దీనికి మేము సంపూర్ణ మద్దతు ఇస్తాం. కానీ సీట్లను పెంచకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించిన రాష్ట్రాలను శిక్షించకుండా దీనిని అమలు చేయాలి. మీ ఉద్దేశం నిజాయితీగా ఉంటే దీనిని అమలు చేయడానికి ఏదీ అడ్డురాదు.” అని స్టాలిన్ అన్నారు.

## నౌకల్లోనే ఉండండి, బయటికి రావద్దు..

హర్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన భారత నావికులకు కేంద్రం అత్యవసర అడ్వయిజరీ జారీచేసింది. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా నౌకల నుంచి బయటకు రావద్దని సూచించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఒక ప్రకటన విడుదలచేసింది. భద్రతాకాంˇణాల దృష్ట్యా ఇరాన్ దాని పరిసర జలాల్లో చిక్కుకుపోయిన భారత నావికులు సున్నితమైన ప్రదేశాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నది. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని సూచించింది. ఎప్పటికప్పుడు భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. నౌకలలో ఉన్న నావికులు వాటిలోనే ఉండాలని పేర్కొన్నది. అప్రమత్తంగా ఉంటూ.. అధికారులు జారీచేసే సూచనలను పాటించాలని కోరింది. కంపెనీ ప్రతినిధులు, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సూచించింది. దాదాపు 40 రోజుల భీకర దాడుల తర్వాత ఇరాన్–అమెరికా మధ్య రెండు రోజుల క్రితం రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తొలగిపోలేదు. అయితే ఇంతలో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడం మరోసారి ఉద్రిక్తతలకు దారితీసింది. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన ఇరాన్ హర్మూజ్‌ను మరోసారి మూసివేసింది. దాంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా తయారైంది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ భారత నావికులకు అడ్వయిజరీ జారీచేసింది.

## బెంగాల్‌లో మళ్లీ అదే రిపీట్ అవుద్ది

హాల్దియా: పశ్చిమ బెంగాల్ ఎన్నికల వేళ సీఎం మమతా బెనర్జీ ప్రభుత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. త్వరలోనే బెంగాల్‌లో మార్పుల రాబోతుందని చెప్పారు. మోదీ గురువారం పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. 2021 ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీపై పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి సాధించిన విజయాన్ని మోదీ ప్రస్తావించారు. గత ఎన్నికల్లో జరిగిన ఆ అద్భుతం ఈ సారి భవానీపూర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. “రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులను ఓడించాలని బెంగాల్ ప్రజలు నిర్ణయించారు. అని నేను చూశాను. ఈ ఉత్సాహం, ఉత్తేజంలోనే బీజేపీ విజయం కనిపిస్తోంది. ఇది మార్పును తీసుకువచ్చే తుపాను. ఇది టీఎంసీ సర్కారుకు వీడ్కోలు. ఐదు సంవత్సరాల క్రితం మేదినిపూర్, నందిగ్రామ్ మార్పునకు మార్గాన్ని చూపాయి. ఇప్పుడు మొత్తం పశ్చిమ బెంగాల్ అదే దారిలో నడవడం ప్రారంభించింది. ఇతర రాష్ట్రాలు ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్నాయి. టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధికి అడ్డంకులు సృష్టించింది. బెంగాల్‌లో ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కాదు. బెంగాల్‌ను అభివృద్ధి వైపుగా తీసుకెళ్లడానికి పునాదిని శక్తిమంతంగా వేసే ఎన్నికలు ఇవి. టీఎంసీ సర్కారును గద్దె దించడం అవసరం. ఇప్పుడు భారత్ వేగంగా పురోగమిస్తోంది. దేశంలో వృద్ధి వేగవంతంగా ఉందంటే అనేక రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయి. కానీ దేశం ముందుకు వెళ్తుండగా, టీఎంసీ సర్కార్ బెంగాల్‌ను వెనక్కి నెడుతోంది” అని ప్రధాన మంత్రి అన్నారు.

**చొరబాటుదారుల పరిశ్రమలు పెరిగాయి..**

ఒకప్పుడు భారత పురోగతికి పునాది వేసిన తయారీ, వాణిజ్యాన్ని బలపరిచిన బెంగాల్‌ను టీఎంసీ అన్ని అభివృద్ధి సూచికల్లో దిగజార్చిందని మోదీ చెప్పారు. ‘ఈ పరిస్థితి మేదినిపూర్, హాల్దియా ప్రజల కంటే ఎవరికి బాగా ఎవరు తెలుసు? శతాబ్దాల క్రితమే

# జనగణన పై ప్రజలు అపోహాలు వీడాలి..

- అనంత డిఆర్ఓఎ.మాలోల..

**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 9:** దేశంలో మొట్టమొదటిసారి పూర్తిగా డిజిటల్ విధాన ములో జనగణన జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియ పై ప్రజలు ఎలాంటి అనుమానాలను అపోహాలను పెట్టు కోవద్దని వాటన్నింటినీ వీడాలని జిల్లా రెవిన్యూ అధికారి మరియు సెన్సెస్ అధికారి ఎ.మాలోల స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం అనంతపురం ఆర్ట్స్ కళా శాలలోని కంప్యూటర్ సైన్స్ మరియు జేఎన్టీయూ కాన్ఫరెన్స్ హాల్ లో క్షేత్ర స్థాయిలో జనగణన నమోదు ప్రక్రియపై ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల కు కల్పిస్తున్న అవగాహనశిక్షణతరగతులను వేర్వేరుగా వెళ్లి స్వయానా పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 16 నుండి ప్రజలు తమ వ్యక్తిగత కుటుంబ వివరాలను ఎవరికి వారే పోర్టల్ ద్వారా స్వీయ గణన నేరుగా నమోదుచేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే జనగణన వివరాలు సేకరించేందుకు మే 1 నుంచి 30 వరకు సెన్సెస్ వివరాలు నమోదు అధికారులు ఇతర ఉద్యోగ ,సిబ్బంది ఇంటింటికి రానున్నారని తెలిపారు. జనగణన వివరాల గోప్యతకు పూర్తిస్థాయిలో చట్టబద్ధత



కల్పించబడినందున ప్రజలు ఎవ్వరు కూడా వివరాల నమోదు లోఎలాంటి అను మానాలు అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. తొలి విడతలో ఆయా ఇండ్ల కుటుంబాల వివరాలు నమోదుచేయడం జరుగుతుందన్నారు.

మరి ముఖ్యంగా ప్రజలు కేవలం వివరాలు మాత్రమే అందించాలని ఆధార్ ,పాన్ కార్డు తదితర ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదని డిఆర్ఓ పేర్కొన్నారు. కుటుంబ వివరాలు పరిశీలించిన అనంతరం ప్రభుత్వానికి



సమర్పించడం జరుగుతుందని ఆ తర్వాత నమోదు అవుతాయన్నారు. అలాగే కుల గణన నమోదు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో 2వ విడతగా ఉంటుందన్నారు. తొలి దశలో భాగంగా ఇండ్ల జాబితా ఇండ్ల గణన నమోదు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం తాసిల్దార్ రాజా తాసిల్దార్ మోహన్ కుమార్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ యువతేజ తదితరులు పాల్గొన్నారు.

# ఫాదర ఫెర్రర్ జిల్లాకు చేసిన వెలకట్టలేనివి..


- వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాజీ శాసనసభ్యులు
- విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు
- అనంతలో ఘనంగా ఫెర్రర్ ఘనంగా జయంతి వేడుకలు
- హాజరైన విశాలా ఫెర్రర్ పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు కుల సంఘాలు

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 9:** కరువు నేలలో 55 సంవత్సరాలకు పైగా జిల్లా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జిల్లా ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ కుల మతాలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన మహనీయుడు ఫాదర్ ఫెర్రర్ అని మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు ఈరోజు అనంతపురం నగరంలోని కలెక్టరేట్ వద్ద గల ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి ఆర్డిటి మహిళా వింగ్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి పూలమాలవేసి జన్మదిన శుభాకాంక్షలు ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవా కార్యక్రమాలు వెలకట్టలేనవి.. ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయని.. అనంతపురం అన్నారు. విన్సెంట్ ఫెర్రర్ 106వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ మాట్లాడుతూ



తీవ్ర కరవు ప్రాంతమైన అనంతపు జిల్లాలో 1969సంవత్సరంలోనే ఆర్డిటీ సంస్థను స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆర్డిటీ ద్వారా విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. లక్షలాది మందికి సేవలందించే ఆర్డీటీకి 2021 నుంచి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ సమస్య ఏర్పడి.. సేవా కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం ఈ విషయంపై నిర్లక్ష్యం వహించడం వలన సమస్య పెద్దదైందన్నారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. ఎఫ్.సి.ఆర్.ఏ రీన్యువల్ చేయించారని ప్రభాకర్ చౌదరి అన్నారు. పేదల పక్షాన సేవలు అందిస్తున్న ఆర్డీటి సంస్థకు కూటమి ప్రభుత్వ సహకారం ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. ఫాదర్ ఫెర్రర్ కు నివాళులు అర్పించిన





వారిలో సాకేహరి పెద్దన్న రామాంజనేయులు కుళ్లాయి స్వామి మధ్యలో చెరువు మళ్లీ శ్రీనివాసులుఆర్డిటి ఎంప్లాయిస్ పెద్ద ఎత్తున దళిత నాయకులు అన్ని వర్గాల ప్రజలుటిడిపి రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, నగరాధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర డైరెక్టర్లు కొండన్న, పోతుల నరసింహులు, ముఖ్య నాయకులు డిష్ నాగరాజు, సంగా తేజస్విని, చేపల హరి, మార్కెట్ శ్రీధర్, సాకే లక్ష్మీ నరసింహులు, జనబలం బాబా, కేశవ నాయుడు, శశాంక్ రాహుల్, సుంకన్న, నారాయణ స్వామి ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ అభివృద్ధి ప్రాజెక్టులపై దృష్టి సారించాలి

- నగర పాలక సంస్థ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్
- త్వరలోనే నగరాభివృద్ధిపై సీఎంతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ శివనాథ్

**అంకుశం న్యూస్ విజయవాడ :ఏప్రిల్ 9:**విజయవాడ నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేలా అధికారులు దృష్టి సారించాలని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి పై అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) సమీక్ష సమావేశంను గురువారం నిర్వహించారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా నేతృతంలో జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, అన్ని విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరై నగర అభివృద్ధి పనులను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.

నగరంలో ఆగిపోయిన స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులు, రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించారు. స్ట్రాం వాటర్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ఇప్పటికే రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ దృష్టి కి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీ శివనాథ్





తెలిపారు. అదే క్రమంలో ప్రజలకు ఇబ్బంది , భారాలు లేకుండా నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుదలపై ఎంపీ, అధికారులు సమీక్ష నిర్వహించారు. నగరంలో నగర పాలక సంస్థకు ప్రస్తుతం ఉన్న ఆదాయ వనరులు, కాంప్లెక్స్‌ల ద్వారా వచ్చే ఆదాయం, ఇంకా ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్న వాటిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. నగరపాలక సంస్థ సమన్వయంతో నగరంలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ చర్చించారు. వాంబే కాలనీ , మధురానగర్ వద్ద రైల్వే వంతెనల నిర్మాణ పరమైన విషయాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలను ఎంపీ చేశారు. నగరంలోని





కాల్వల బ్యూటిఫికేషన్‌పై ఎంపీ చిన్ని అధికారులతో చర్చించి ఏ విధంగా కాల్వల బ్యూటిఫికేషన్ చేయాలనే దానిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అతి త్వరలో విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో సమావేశం ఉంటుందని అధికారులకు తెలిపిన ఎంపీ చిన్ని ఆ సమావేశం నాటికి నగర సమగ్ర అభివృద్ధిపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నగర అభివృద్ధిపై ఇప్పటికే సిద్ధం చేసిన డీపీఆర్ లోని పలు అంశాలపై చర్చించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు

## జనాభా గణనతోనే దేశాభివృద్ధి సాధ్యం: తహశీల్దార్ విజయ్ కుమారి

**రాప్తాడు అంకుశం న్యూస్ ఏప్రిల్ 9:** "దేశ భవిష్యత్తు ప్రణాళికలకు ఆధారమైన జనాభా గణాంక సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని



రాప్తాడు తహశీల్దార్ మరియు సెన్సెస్ చార్జ్ ఆఫీసర్ బి. విజయకుమారి అన్నారు. గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించిన 'జనాభా గణాంక సర్వే 2027 శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు మొదటి బ్యాచ్ శిక్షణ కొనసాగుతుందని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ఇళ్ల గణాంక సర్వేలో ఖచ్చితమైన వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా గొందిరెడ్డిపల్లి స్కూల్ అసిస్టెంట్ రాజశేఖర్, సనప స్కూల్ అసిస్టెంట్ మదన్ మోహన్ వ్యవహరించి సర్వే మెళకువలను వివరించారు. ఈ శిక్షణలో ఏఎస్ఓలు రాజ్యలక్ష్మి, మమతతో పాటు పలువురు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పరిటాల సునీతను కలిసిన పుల్లెల గోపిచంద్

తిరుపత్రి విమానాశ్రమయంలో మర్యాదపూర్వక భేటి





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 9:** భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, కోచ్ పుల్లెల గోపిచంద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. తిరుమల పర్యటనలో భాగంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న ఎమ్మెల్యే సునీతకు గోపిచంద్ కనిపించారు. దీంతో ఆయన వెంటనే ఎమ్మెల్యే సునీత వద్దకు వచ్చి ఆప్యాయంగా పలుకరించారు. గతంలో కలిసిన పలు సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సునీతతో తిరుపతిలో పని చేసే అనంతపురం జిల్లాకు చెందిన పలువురు పోలీస్ అధికారులు కలిశారు. సీఐ, ఎస్ఐలు కలవగా వారిని ఆప్యాయంగా పలుకరించారు.

## ధర్మవరం లో బీజేపీ మంత్రి సత్య కుమార్ యాదవ్ సతీమణి శ్రీ మతి త్రివేణి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం ఏర్పాటు పట్ల హర్షం

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 9:** ధర్మవరం లో పెద్ద ఎత్తున రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు మేరకు ఆయన సతీమణి శ్రీ మతి త్రివేణి గారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర చేనేత బీజేపీ నాయకులు గిర్రాజు నాగేష్ గురువారం హర్షం ప్రకటించారు.ఈ కంటి వైద్యం వలన ఎంతో మంది చేనేతలకు కూడా ప్రయోజనం అన్నారు.



## ధర్మవరం ఎమ్ ఆర్ వో సురేష్ బాబుకు జానపద పుస్తకాలు అందజేత

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 9:** హైదరాబాద్ తెలుగు విశ్వ విద్యాలయం మాజీ ప్రొఫెసర్ డా. చిగిచెర్ల కృష్ణారెడ్డి బుధవారం తాను రచించిన జానపద పుస్తకాలు ధర్మవరం తహసీల్దార్ సురేష్ బాబుకు కు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12 వతేది ధర్మవరం మండలం సుబ్బారావు పేట గ్రామం లో జానపద కళాకారుల యువజన సంఘం ఆధ్వర్యంలో చెపడుతున్న సాశీస్కృతిక కార్యక్రమం సందర్భంగా ఈ పుస్తకాలు అందజేసినట్లు డా. చిగిచెర్ల కృష్ణారెడ్డి తెలిపారు



## నేను కూడా నిర్మల కాన్వెంట్ లోనే చదువుకున్నా,

- బ్రెయినీ స్టార్ పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం ఏప్రిల్ 9:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం



అందిస్తున్నారని, అది కూడా ఎక్కడా ఏ ఒక్క నాయకుల పేర్లు పెట్టకుండా ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ అందుస్తున్నారని అన్నారు..నేడు కళ్యాణదుర్గం పట్టణంలో బ్రెయినీ స్టార్ ప్రయివేట్ పాఠశాల నూతన భవనాన్ని పాఠశాల యాజమాన్యంతో కలసి రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించారు.. పాఠశాల గదులను, చిన్నారులకు ఆటల గది, సైన్స్ గది, ఇతర గదులను పరిశీలించారు..అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ నా చిన్నప్పుడు నిర్మల కాన్వెంట్ లో విద్యను ప్రారంభించి, అక్కడ నేర్చుకున్న ఇంగ్లీష్ బేసిక్ ఇప్పుడు ఉపయోగపడుతోందని, అలాగే ప్రతి తల్లిదండ్రులు కూడా వారి చిన్నారుల పట్ల జాగ్రత్త వహించి ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడాలని అన్నారు..ఉన్నత చదువు, సంస్కారం రెండు ఉన్నప్పుడే మంచి ఉన్నత స్థాయికి ఎదుగుతారని, మనం చదువుకునే చదవుతో ఏ దేశంలోనైనా రానించవచ్చని అన్నారు.. ఒక చిన్న పాఠశాలగా 25 మందితో ప్రారంభించి నేడు ఇంత పెద్ద భవంతిలోకి రావడం అది కూడా 250 మంది విద్యార్థులతో పాఠశాల నడుస్తుండటం గొప్ప విషయం ఇందుకు యాజమాన్యం కృషి అమోఘమన్నారు..మన వెనుకబడిన ప్రాంతంలో విద్యపై ఉన్న మక్కువ చాలా ఎక్కువని, అంతేకాకుండా ఇక్కడ ఉచిత డీఎస్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి 1200 మందికి పైగా శిక్షణ తీసుకుని అందులో కూడా 88 మంది ఉపాధ్యాయులుగా నియమితులు అయ్యారు అంటే అర్థం చేసుకోవాలని, గ్రామాల్లో చాలా చోట్ల పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయి వాటి గురించి ఒక్క మెసేజ్ చేస్తే చాలు స్పందించి వాటికి రిప్లే ఇవ్వడమే కాకుండా సమస్య పారిష్కరించే బాధ్యతను నారా లోకేష్ తీసుకుంటున్నారు.


## మునిసిపాలిటీలన్నీ అభివృద్ధి చేయాలి

- మున్సిపాలిటీల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 9:** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలో అభివృద్ధి జరగాలని అందుకోసం ప్రత్యేక ప్రణాళికలతో కమిషనర్లు సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



అన్నారుముందుకు రావాలనికలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు జిల్లాలోని మున్సిపాలిటీలలో పారిశుధ్యం మెరుగుపరచడం మరియు అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం మున్సిపల్ కమిషనర్లు (వీజం), అధికారులు మరియు ఇంజనీరింగ్ సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి,



"చెత్త నుండి సంపద" సృష్టించే దిశగా అడుగులు వేయాలి.పట్టణాల్లో పారిశుధ్యంపై రాజీ పడకూడదని, క్షేత్రస్థాయి శానిటరీ వర్కర్ల నుండి ఉన్నతాధికారుల వరకు అందరూ సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ గారు 100 రోజుల ప్రణాళికలో భాగంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీల్లో నిర్దేశించిన 6 రకాల ప్రాధాన్యత పనులను వేగంగా పూర్తి చేయాలి అని అధేసించారు .మున్సిపల్ ఆస్తులను సంరక్షిస్తూనే, ఆదాయాన్ని పెంచే మార్గాలపై అధికారులు దృష్టి సారించాలి.

(PPP) పద్ధతిలో చేపట్టే పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా (సకాలంలో) పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు (SI), రెవెన్యూ అధికారులు (RO), టౌన్ ప్లానింగ్ సిబ్బంది మరియు ఏఈలు (AEs) పాల్గొన్నారు.

## ప్రభుత్వ చదువుల పై అవగాహన కార్యక్రమం!

**అంకుశం న్యూస్ దర్మవరం ఏప్రిల్ 9:** ప్రస్తుత కాలంలో ప్రయివేటు చదువులు అధిక ఖర్చుతో కూడుకున్న పని దీనిబదులు పిల్లల తల్లితండ్రులు తమ తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలోనే ఇంటర్ చదివించాలని కోరుతూ ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అధ్యాపకులు రామాంజున రెడ్డి



కోరారు. తమ ప్రిన్సిపాల్ ఎమ్. వనితా వాణి ఆధ్వర్యంలో గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టామన్నారు. కనంపల్లి, పోతుల నాగేపల్లి, మేడాపురం తదితర గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థిని ల భవిష్యత్ కోసం వారిని ప్రభుత్వ కళాశాల లోనే చదివించాలని ఆయన పిలుపు నిచ్చారు.